## పోక్సో కేసులో ఒకరి రిమాండ్

దహెగాం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బండి రవిని పోక్సో కేసులో ఆదివారం రాత్రి అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కె రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక దహెగాం మండలంలోని ఓ గ్రామంలో ఉన్న తన మేనత్త ఇంటికి వచ్చింది. మేనత్త ఇంట్లో ఉండగా వరుసకు మామ అయిన రవి బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

## భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి


సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టాన్ని క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు భూసమస్యలు తలెత్తకుండా కొత్త చట్టం అమలు చేస్తుందన్నారు. దీన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

## ట్రస్టు సేవలు అభినందనీయం

పెంచికలపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నిషా జోహ్రి, జగేంద్రకుమార్ జోహ్రి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఎస్‌వో కవిత అన్నారు. పెంచికలపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు నిషా జోహ్రి, జగేంద్రకుమార్ జోహ్రి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు అమిత్ జోహ్రి తరఫున ట్రస్ట్ సభ్యుడు గుడ్డం మహేష్‌గౌడ్ విద్యార్థులకు సోమవారం ఐదు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌వో కవిత మాట్లాడుతూ నిషా జోహ్రి, జగేంద్రకుమార్ జోహ్రి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భుజంగరావు, రాజాగౌడ్, తిరుమల్ గౌడ్, రేణుక, హరీష్, లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు వెన్నెల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని లుంబినీ దీక్ష భూమి సమీపంలో నిలిచి ఉన్న ఆటోను మరో ఆటో ఢీ కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న మండలంలోని కౌటగూడ గ్రామానికి చెందిన కుర్సింగ కృష్ణ, మమత, సరస్వతి, లలితకు తలకు, చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అంజన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రణాళికతో 'సాగు'దాం

- వానాకాలం పంటకు ముందస్తు చర్యలు మేలు
- వేసవి దుక్కులతో ప్రయోజనం
- భూసార పరీక్షలు కీలకం
- అధిక ఎరువులతో అనర్థాలు

వాంకిడి ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): త్వరలో వానా కాలం సీజన్ ప్రారంభం కానుంది. దీని కోసం రైతాంగం ఇప్పటి నుంచే సాగుకు సన్నాహాలు చేసుకుంటోంది. ముందస్తు ప్రణాళికతో సాగితే అధిక దిగుబడులు, మంచి లాభాలు పొందే అవకాశముంటుంది. భూసార పరీక్షలు, వేసవి దుక్కులు, చేను చదును, విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి. ఎరువుల వాడకం, పంటకు అనుగుణంగా భూమిని సిద్ధం చేయ డం, తదితర ప్రణాళికలను ముందస్తుగా తయారు చేసుకుంటే పంట దిగుబడి పొంద డానికి అవకాశం ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతు న్నారు. తొలకరి వర్షాలు పడేవరకు వేచిచూసి దుక్కి పనులు ప్రారంభించుకునే కంటే ముందునుంచే సాగుకు సన్నద్ధమైతే సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చు.

### పంట పొలాలు చదును చేసి..

వానాకాలం సాగుకు ముందునుంచే పంట పొలాలను చదును చేసుకుని నెలరోజుల ముందు వేసవి దుక్కులు దున్నుకోవాలి. తొలకరికి ముందే పంట విత్తుకోవడానికి భూములను సిద్ధం చేసుకోవాలి. వర్షాలకు ముందే విత్తు నాటడానికి భూములను తయారు చేసుకోవాలి. పంట కోతల అనంతరం భూమిని వృధాగా వదిలివేయకుండా వేసవిలో దుక్కి దున్నినట్లయితే చీడపీడలను కొంత వరకు నివారించవచ్చు. నేలను లోతుగా దున్నడంతో కొంత తేమలో ఉన్న కీటకాలు నశిస్తాయి. 35-40 సెంటీమీటర్ల లోతుగా దుక్కి చేయడంవల్ల భూమిలో గట్టి పొర పగిలి నేల బాగా గుల్లబారుతుంది. వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది. మొదటిసారి దుక్కులు దున్నిన తర్వాత రెండోసారి దున్నే ముందు పశువుల ఎరువు, వర్మీకం పోస్టుగానీ, వ్యవసాయ అధికారులు సూచించిన చెరువు మట్టిని పొలంలో వేసుకోవాలి. దీంతో పంట దిగుబడి పెరిగుతుంది. సేంద్రియ ఎరువులను అం దించడం ద్వారా సూక్ష్మపోషక లోపాలను నివారించవచ్చు.

### పత్తి ఏరివేత అనంతరం

జిల్లాలో ఏటా పత్తి పంట దిగుబడి అనంతరం పత్తి చెట్ల మొదళ్లను కుప్పగా చేసి రైతులు తగలబెడుతుంటారు. దీని ద్వారా సమయం వృధా కావడమే కాకుండా ఎటువంటి లాభం లేకుండా పోతున్నది. ఒక్కొక్క కర్రను పీకేస్తుంటారు. దీనికోసం కూలీలను పెడుతుంటారు. కానీ కూలీల సమస్య లేకుండా పత్తి మొదళ్ల వృధా పోకుండ చేయడానికి రోటవేటర్ సహాయంతో భూమిలో తేమ ఉన్నప్పుడు కలియ దున్నాలి. తర్వాత మరోసారి రోటవేటర్‌తో దున్నాలి. ఇలా చేస్తే భూసారం పెరగడమేకాకుండా పత్తి పంటకు కావాల్సిన కృత్రిమఎరువులను తగ్గించవచ్చు. ఈ పద్ధతి జిల్లాలో అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో మాత్రమే రైతులు ఆచరించి లబ్ధి పొందుతున్నారు.

### పంటకు కూడా..

మనిషిలో వ్యాధి నిర్ధారణకు ఏ విధంగానైతే రక్త, మూత్ర పరీక్షలు అవసరమో పంటకు కూడా భూసార పరీక్షలు అవసరమే. భూసార పరీక్షకు ముందు మట్టి నమూనాలు సరైన పద్ధతిలో తీసుకోవాలి. భూమిలో సారం ఎంత వరకు ఉంది. ఎలాంటి విత్తనాలు, ఎంత మోతాదులో ఎరువులు వాడాలి అనేది తెలుసుకోవడానికి భూసార పరీక్షలు కీలకం. అధిక దిగుబడికి పోటీ పడి ఎక్కువ మోతాదులో ఎరువులు వేసి నష్టం వాటిల్లుతుంది. భూసార విలువలు తెలుసుని కాలానికి అనుగుణంగా పంటల సాగు తీరు మార్చుకోవల్సిన అవసరం ఉంది. భూసార పరీక్షలపై ప్రభుత్వం విస్తృతప్రచారం చేస్తూ రైతులకు అవగాహన కూడా కల్పిస్తుంది. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే పంటలు విత్తుకోవాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. భూసార పరీక్షల ద్వారా భూమిలో సూక్ష్మ, స్థూల పోషకాల లోపాలు, మోతాదు పద్ధతిలో ఎరువుల వాడకం ద్వారా అద నపు ఖర్చులు తగ్గించుకునే వీలుంది. భూమిలో భాస్వరం వినియోగాన్ని బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి. ఆధునిక యంత్రాల వినియోగం సాంకేతిక పరిజ్ఞానం పాటించడం వల్ల ఎక్కువ దిగుబడులు సాధించుకోవచ్చు. ఇలాంటి పద్ధతులు పాటించకుండా వేల రూపాయల పెట్టుబడులు పెడుతూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇసుక నేలలు, బంక మట్టి నేలలు, రేగడి నేలలు, నీరు నిలిచే నేలలు తదితర నేలలకు అనుగుణంగా పంట విత్తుకోవడంతో ఆశించిన దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

### సేంద్రియ ఎరువుల వాడకం

సేంద్రియ ఎరువుల వాడకంతో నేలలో కుళ్లి ఖనిజ పొరలను అభివృద్ధిచేసి పంటకు అవసరమైన స్థూల, సూక్ష్మ పోషకాలను అందిస్తాయి. రసాయనిక, భౌతిక, జీవగుణాలపై ప్రభావం చూపిస్తాయి. సేంద్రియ ఎరువులను వేసి భూమిలో కలియదున్నాలి. సేంద్రియ పదార్థం వేయడం వల్ల భూమి గట్టి పడకుండా గుల్లగా ఉంటుంది. నీరు బాగా ఇంకడం వల్ల భూమిలో తేమ గణనీయంగా పెరిగి విత్తనం బాగా మొలకెత్తుతుంది. సాలుకు అడ్డంగా సేద్యం చేస్తే నీటి సంరక్షణ పెరుగుతుంది. విత్తనం వేయడం, అంతర కృషి చేయడం వల్ల వర్షపు నీరు వాలుగా ఉన్న వైపు పరిగెత్తే అవకాశం ఉండదు. నీటి వేగం తగ్గి భూమిలోకి ఇంకడానికి అవకాశం కలుగుతుంది. ఎక్కువ నీరు భూమిలోకి ఇంకడం వల్ల తేమ శాతం పెరిగి పంటకు మేలు జరుగుతుంది.

### ప్రణాళికతో సాగు చేయాలి..

**- మిలింద్‌కుమార్, ఆసిఫాబాద్ ఏడీఏ**



రైతులు ప్రణాళికతో సాగుచేస్తే అధికదిగుబడులు సాధించుకోవచ్చు. వేసవిలో భూములను లోతుగా దున్నాలి. దీని వల్ల భూమిలోని పంటలను నాశనం చేసే క్రిములు చనిపోతాయి. వానా కాలం పంట ప్రారంభానికి రెండు నెలల ముందు నుంచే వేసవి దుక్కులు దున్నుకోవాలి. కొంత మంది రైతులు వర్షాకాలం సమీపించే వరకు పంటలను ఉంచుతున్నారు. వేసవి దుక్కులు దున్నడం లేదు. దీంతో దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ పంటల సాగు చేసి దిగుబడులు సాధించుకోవాలి.

# అంబేద్కర్‌కు ఘన నివాళి


కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దండే విఠల్


పెంచికలపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా సోమవారం అంబేద్కర్, చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాగజ్‌నగర్‌లో అంబేద్కర్ జయంత్యోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ఎమ్మెల్సీ, దండే విఠల్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జడ్పీ మాజీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు, టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంటు కన్వీనర్ గుళ్లపల్లి ఆనంద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ సద్దాంహుస్సేన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**రెబ్బెన, (ఆంధ్రజ్యోతి):** రెబ్బెనలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్రాజు రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కిరణ్‌కుమార్, అధికార ప్రతినిధి అంజేయులు గౌడ్, అంబేద్కర్ ప్రొగ్రాం మండల కన్వీనర్ కిషోర్ పాల్గొన్నారు.

**వాంకిడి, (ఆంధ్రజ్యోతి):** మండలంలోని ఖిరిడి, ఇందాని, ఖమన, కనర్‌గాం, బెండార, బంబార, వాంకిడి తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఉప్రె జైరాం పంచశీల్ జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు విశ్వప్ర సాద్‌రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసిఫాబా ద్ మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మాజీ మార్కెట్ క మిటీ చైర్మన్ మల్లన్న పాల్గొన్నారు.

**బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి):** మండలంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బెజ్జూరులో ఎస్సై ప్రవీణ్‌కుమార్ అంబేద్కర్ విగ్ర హానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

**దహెగాం, (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయ కులు తిరుపతి, రాజయయ, మోహన్, వెంకటేష్, భీమయ్య, నాగేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ భవనం నుంచి ర్యాలీ నిర్వహించి డౌనల్ ఏరియాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాల వద్ద అధికారులు నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి):** మండలంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ముందుగా ఎల్లూరు నుంచి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా మీదుగ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాంచందర్, రాజన్న, చంద్రమౌళి, కృష్ణ, సదాశివ్, రాజేశ్వర్, కిరణ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**కౌటాల, (ఆంధ్రజ్యోతి):** మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈవో హన్మంతు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నానాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి):** మండలంలో అంబేద్కడ్ జయంతిని నిర్వహించారు. డబ్బా, రణవెల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

**సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు ఘనంగా నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ అసోసెషన్ అధ్యక్షుడు కాంబాలే బావరావు తదితరులు పాల్గొన్నారు.

**తిర్యాణి, (ఆంధ్రజ్యోతి):** మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, నాయకులు అనీల్‌గౌడ్, సాగర్, వెంకటేశంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి, (ఆంధ్రజ్యోతి):** మండలంలో అంబేద్కర్ చిత్రపటాల వద్ద నాయకులు, అధికారులు నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో అంజద్‌పాషా నాయకులు మోతిరాం, కలాం పాల్గొన్నారు.

**జైనూర్, (ఆంధ్రజ్యోతి):** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ అన్నారు. అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.

**లింగాపూర్, (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రాహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ ఇన్‌చార్జి శ్యామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


వాంకిడిలో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న బౌద్ధ ఉపాసకులు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

## సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవాలి

సిర్పూర్(యు), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలు తమ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకుంటూ ముందుతరాలకు అందించాలని కోయ పూనేం గోండి ధర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్క మానిక్ రావు, కోయ పూన్నేం జాతీయ నాయకుడు చుంచు రామకృష్ణ అన్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి 14 వరకు మహారాష్ట్ర జిల్లా గోండియా,సాలేకాస తాలుక కచ్చర్‌ఘడ్‌లోని గోండ్వాన గోటూల్‌లో మూడు రోజుల సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కోట్నాక కోశారావు, కోయపూన్నేం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం ఆనంద్‌రావు హాజరయ్యారు.

## బుద్ధ విహార్ నిర్మాణానికి నగదు వితరణ


నగదు అందజేస్తున్న రిటైర్డ్ వీఆర్‌వో దుర్గం దుర్గాజీ

వాంకిడి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జైత్వాన్ బుద్ధ విహార్ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వీఆర్‌వో దుర్గం దుర్గాజీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం రూ. 1.11.111 అందజేశారు. మండల కేంద్రంలో బుద్ధ విహార్ నిర్మాణ దశలో ఉన్నందున తన వంతు సాయంగా నగదును అంబేద్కర్ సంఘం సభ్యులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్య క్షుడు జైరాం ఉప్రె, ప్రధానకార్యదర్శి దుర్గం సునీల్‌కుమార్, నాయకులు విలాస్, రాజేంద్రప్రసాద్, విజయ్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎంపీపీలు అర్థిక, విమలాబాయి తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన

సిర్పూర్(టి), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో ఏడీఏ మనోహర్, ఏవో గిరీష్‌కుమార్ రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. సాగులో ఇబ్బందులు ఉంటే అధి కారులను కలిస్తే సూచనలు చేస్తారని తెలిపారు. పంటలు దిగుబడులు పొందాలని సూచించారు. భూమాత కార్యక్రమం తది తర విషయాలపై వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీగూడాల్లో అవ్వల్‌పేన్ ఉత్సవాలు


దేవుగూడలో ఊరెగింపు నిర్వహిస్తున్న ఆదివాసీలు

సిర్పూర్(యు), ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదివాసీ గూడాల్లో అవ్వల్‌పేన్(అమ్మ) దేవుడి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని దేవుగూడలో సోమవారం అవ్వల్‌పెన్ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్రం జ్యోతిరాం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించారు.

## నియామకం

జైనూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జైనూర్ కమిటీ అధ్యక్షుడిగా కాంబ్లే బాబా సాహెబ్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా అధ్యక్షుడు బాబా సాహెబ్‌ను సభ్యులు సన్మానించారు.

## చలివేంద్రం ప్రారంభం

కౌటాల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కుమరం భీం కమ్యూనిటీ భవనంలో ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ మాంతయ్య సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బాపు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

రెబ్బెన, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన ఇందిరనగర్‌లో మహంకాళీ జాతర మూడో రోజు సోమవారం వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఒడి బియ్యం, ముడపులు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకుడు దేవర వినోద ప్రసాదం అందజేశారు.

## ఆత్మీయ సమ్మేళన కరపత్రాల పంపిణీ

కాగజ్‌నగర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్‌నగర్ మండలం కోసినిలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన కర పత్రాలను సోమవారం ఎస్పీఎం గేటు ఎదుట బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్పీఎం కార్మికుల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సీపీ రాజ్ కుమార్, అంబాల ఓదేలు, మోయిన్, గోగర్ల కన్నయ్య, రాగులయ్య, జాడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు

**పూర్ణిమ, ఏపీఎం**



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

**ఆంధ్రజ్యోతి:** వేసవిలో ఉపాధి హామీ కూలీలకు సౌకర్యం కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**ఏపీఎం:** వేసవిలో ఉపాధి హామీ కూలీలు ఎండ దెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ పంచాయతీ నుంచి నీటి, నీడ సౌకర్యం కల్పిస్తున్నాం. ఉన్నతాధి కారుల సూచనల మేరకు ఏర్పాట్లు చేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా?

**ఏపీఎం:** ఇంకుడు గుంతలు ప్రతి గ్రామ పంచాయతీలలో బోర్‌వెల్స్ దగ్గర, బావుల దగ్గర నిర్మించుకోవచ్చని సూచిస్తున్నాం. ఇళ్లల్లోనూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచిస్తున్నాం. దీంతో ఇంట్లో ఉన్నబావులు, బోరుల్లో తగినంత నీరు ఉంటుందని చెబుతున్నాం..

**ఆంధ్రజ్యోతి:** ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉపయోగపడే పనులు ఏం కొనసాగుతున్నాయి?

**ఏపీఎం:** రైతులకు ఉపయోగపడే పనులు చిన్న ఊట కుంటలు, పాతకుంటలో పూడిక తీత, చెరువులో పూడిక తీయడం వంటి పనులు చేపడుతున్నాం. దీంతో ఆపటు కొత్త పంట కాలువలు, పాత కాలువల్లో పూడిక తీయడం, ఫారెస్టులో ఎస్ఎంసీ ట్రెంచ్‌లు, సీసీటీలు, పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్లు, క్యాటిల్ షెడ్ పనులు చేపడుతున్నాం.

- కౌటాల, ఆంధ్రజ్యోతి

## ఇసుక డంపు స్వాధీనం

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండల పరిధిలోని చిర్రకుంట గ్రామ శివారులో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంప్‌ను సోమవారం సీఐ రవీందర్ పోలీసు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా గ్రామ శివారులో ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన సుమారు 100 ట్రిప్పుల ఇసుక డంప్‌ను గుర్తించారు. పట్టుకున్న ఇసుక డంప్‌ను తహసీల్దార్‌కు అప్పగించామని తెలిపారు. అక్రమ ఇసుకను అనుమతి లేకుండా తరలించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠినమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వారు ప్రభుత్వ నిబంధనల మేరకు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుని, ఇసుకను తెప్పించుకోవాలని సూచించారు.

# ప్రధాన రోడ్డుపై గుంతలు





జైనూర్ సమీపంలో కాలేజ్‌గూడ వద్ద ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలు

- రాకపోకలకు వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

జైనూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పాలకులు చెబుతున్న మాటలు ఆచరణలో కనబడడం లేదు. ఆయా గ్రామాలకు వెళ్లేందుకు వెళ్లే ప్రధాన రహదారిపై అడుగడుగునా గుంతలు పడ్డాయి. మరమ్మతులు చేపట్టక పోవడంతో వాహన దారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కుమరం భీం జిల్లా కేంద్రం నుంచి జైనూరు మండల కేంద్రం మీదుగా ఆదిలా బాద్‌కు చేరుకునే రోడ్డుపై పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహన దారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గుంతల మూలంగా తరుచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు చెబుతున్నారు.

### జైనూర్ మీదుగా..

జైనూర్ మీదుగా కుమరంభీం జిల్లాలోని కౌటాల, కాగజ్‌నగర్, బెజ్జూరు , దహెగాం, తిర్యాణి, వాంకిడి, ఆసిఫాబాద్, కెరమెరి జిల్లా మండలాల ప్రజలు నిత్యం అత్యవసర పనుల నిమిత్తం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఆసిఫాబాద్ నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి సుమారు 120 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డును నాలుగేళ్ల క్రితం నిర్మించారు. ఈ డబుల్‌రోడ్డుపై పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇలాంటి ప్రధాన రహదారిపై గుంతల పడి అధ్వానంగా మారడంతో రాకపోకలకు గంటల తరబడి సమయం వృథా అవుతుందని వాహనదారులు వాపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ ఆసిఫాబాద్ నుంచి జైనూరు మీదుగా రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డును పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

సుమారు మూడేళ్ల క్రితం ఉట్నూరు మండలంలోని హస్నాపూర్, నార్నూరు ఎక్స్ రోడ్డు నుంచి జైనూరు మీదుగా ఆసిఫాబాద్ వరకు రు. 2 కోట్లు వెచ్చించి ప్రధాన రోడ్డుపై అక్కడక్కడ ప్యాచ్ వర్క్ పనులు చేపట్టారు. గత ఏడాది జూలై, ఆగస్టు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పైపైన చేపట్టిన మరమ్మతు పనులు మళ్లీ దెబ్బతిన్నాయి. రోడ్లపై పలు చోట్ల ఏర్పడిన గుంతలు రాత్రి సమయాల్లో కనబడక పోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అధికారులు మరమ్మతులు చేపట్టాలి..
**తొడ్సం రాజేందర్, పవర్‌గూడ**



జైనూరు మండల పరిధిలో గల జంగాం హనుమాన్ ఘాట్ నుంచి ఆసిఫాబాద్ వరకు రోడ్డు కు మరమ్మతు చేపట్టాలి. ప్రయాణికుల ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. పెద్ద, పెద్ద గుంతలు పడడంతో వాహనదారులు రాకపోకల కు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలి.

### తరచుగా ప్రమాదాలు..
**మరప మానిక్‌రావ్, పవర్‌గూడ**



భూసిమెట్ట ఘాట్ నుంచి కెరమెరి ఘాట్ వరకు కనీసం ఎనిమిది కిలో మీటర్ల పరిధిలో ఉన్న మూల మలుపుల్లో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూలమలుపుల్లో హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు వేగంగా వస్తున్నాయి. దగ్గరగా వచ్చే వరకు ఎదురుగా వచ్చే వాహనం కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

## కాంగ్రెస్ పార్టీతో కాకా కుంటుంబానికి 75 ఏళ్ల అనుబంధం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతో కాకా కుటుంబానికి 75ఏళ్ల అనుబంధం ఉందని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకు 20ఏళ్ల బంధమే అని, తెలిసీతెలియని మాటలు మాట్లాడడం సరైంది కాదని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం రాత్రి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి పదవిపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కాకా కుటుంబంపై ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్వే చేసిన అనంతరం కాకా కుటుంబంలో ముగ్గురికి టిక్కెట్లు ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లోకి వెళ్లామని సొంత లాభం కోసం పార్టీలు మారలేదన్నారు. ఒకే పార్టీలో ఉంటూ సాటి ఎమ్మెల్యేలపై ఇలాంటి వ్యాఖ్యలు సరైంది కాదన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో జైపూర్ పవర్‌ప్లాంట్‌తో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఘనత కాకా కుటుంబానికే దక్కుతుందన్నారు. 2006లో ప్రేంసాగర్‌రావుకు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇప్పించిన ఘనత కాకా కుటుంబానిదే అన్నారు. ఎన్నో సందర్భాల్లో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కాకా కుటుంబం చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ పట్టాదారులు కాకాకుటుంబం అని కొనియాడడం రాష్ట్ర ప్రజలందరికి తెలిసిందేనన్నారు. ప్రేంసాగర్‌రావు తెలిసితెలియని మాట లు మాట్లాడడం సరైంది కాదని ఏదైన అధిష్టానానికి ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కాకా కుటుంబం నుంచి మంత్రి పదవి కోసం ఎవరి ప్రయత్నాలు చేస్తున్నామని అధిష్టానం ఎవరికి మంత్రి పదవి ఇచ్చినా స్వాగతిస్తానన్నారు. కాకా కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మండల అధ్యక్షుడు ఎండీ ఈస, నాయకులు రత్నం ప్రదీప్, సూరిబాబు, కంకటి శ్రీను, సిరంగి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ తెలిపారు. సోమవారం పట్టణంలోని లక్ష్మీభవానీ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన లేబర్ కోడ్‌లపై అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇష్టారీతన కార్మికుల హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. జాతీయ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తోందని, కార్పోరేట్‌శక్తులకు పెద్దపీట వేస్తున్నదని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు రెండు ఒక్కటేనని తెలిపారు. మే 20న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెను విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలన్నారు. తమ యూనియన్ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు సీఐటీయూలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగరాజు గోపాల్, రాజారెడ్డి, మంద నర్సింహారావు, అల్లి రాజేందర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పశువులను అడవిలోకి అనుమతించాలి

జన్నారం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పశువులను, జీవాలను అడవిలోకి అనుమతించాలని బీసీ సంఘం నాయకులు రామోజు కొండయ్య, నర్సింహులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జన్నారం అటవీ పరిధిలోని లింగయ్యపల్లి, చింతలపల్లె, తపాలపూర్, చింతగూడ, ఇందన్‌పల్లి, కలమడుగు, కవ్వాల గ్రామాల్లోని యాదవులు, పశుపోషకులు గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వీటిని అటవీ ప్రాంతంలో మేత మేపుకునేందుకు అనుమతులు ఇవ్వాలని లేకుంటే వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందన్నారు. వారి జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉందని, ఉన్నతాధికారులు స్పందించి పశువులను అడవిలోకి మేత కోసం అనుమతులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు కోడూరి చంద్రయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ఆదర్శం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సము దాయంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అంబేద్కర్ సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, వివిధ సంఘాల నాయకులు అధికారులతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ తనజీవి తాన్ని త్యాగం చేశారని చెప్పారు. సంఘ సంస్కర్తగా, న్యాయ వేత్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా సమకాలన హక్కులు, అంటరాని తనం నిర్మూలనకు ఎనలేని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ భారత రాజ్యాం గం నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర చాలా కీలకమైన దని చెప్పారు. అనంతరం ఆర్థిక ప్రోత్సాహం కింద కులాంతర వివాహం చేసుకున్న ఒక్కో జంటకు రూ.2.50 లక్షల బ్యాండ్ లను అందజేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రం లోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో అధికారులు సజీవన్, భిక్షపతి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, అలీబీన్ అహ్మద్, శ్యామా నా యక్, అశోక్, కేశవరావు, రమేష్, విశాల్, నిజాం, తుకారాం, ఆత్మారాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి):** అంబేద్కర్‌ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. ఎస్పీ కార్యాలయంలో అంబ్కేదర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కోసం ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాజ్యాంగంలో పొందు పర్చిన సమానత్వ స్వేచ్ఛ, సోదరభావం విలువలను నిలుపుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. . కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాణాప్రతాప్, ఆర్ఐ పెద్ద న్న, అంజన్న, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయశంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ పెంచాలి




నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ సిబ్బందికి రెమ్యూనరేషన్‌పెంచాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం నాయకులు డీఈవో కార్యాలయంలో క్యాంప్ ఆఫీసర్ దామోదర్‌కు వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేసే పనికి ఇచ్చే భృతికి సంబంధం లేకుండా ఉందన్నారు. చాలా తక్కువ మొత్తం చెల్లించి ఉపాధ్యాయులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నా రన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరారు.

## కన్నుల పండువగా ర్యాలీ



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ జయంతి సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం రాత్రి ర్యాలీ కన్నుల పండువగా కొనసాగింది. అంబేద్కర్ చౌరస్తా, తిరందాజ్ చౌరస్తా, లారీ చౌరస్తా, రాజీవ్ గాంధీ మీదుగా మార్కెట్ వరకు సాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంత రం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ర్యాలీ సందర్భంగా వచ్చిన వారికి ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే హరీష్ బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మున్సిపల్ మాజీ చైర్మన్ సద్దాం హుస్సేన్, హిందుజాగర్ సంస్థ ఆధ్వర్యంలో చల్లటినీరు, అల్పాహారం అందజేశారు.

# గనులపై అంబేద్కర్ జయంతి వేడుకలు




- పాల్గొన్న సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు



శ్రీరాంపూర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సింగరేణి గనులు, అధికారుల కార్యాలయాల్లో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పలువురు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్‌జయంతిని పురస్కరించుకొని డీజీఎం(పర్సనల్) అరవిందరావు అధ్యక్షతన జీఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, జీఎం కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి అతి పెద్ద ప్రజాస్వామ్యానికి అందించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని కొనియాడారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జీఎం బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా సంయుక్త కార్యదర్శి భీమన్న, ఎస్‌సీ లైజన్ అధికారి కిరణ్ కుమార్, ఎస్‌టీ లైజన్ అధికారి గుండేరావు, వివిధ సంఘాల నాయకులు శంకరయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలో మేనేజర్ శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, సంక్షేమాధికారి శంకర్, నాయకులు చంద్రమోహన్, బుచ్చయ్య, సత్తయ్య, కమ్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. హెచ్ఎంఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో కేంద్ర కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య, కంబాల నర్సయ్య మాట్లాడారు. సింగరేణిలో అనేక గ్రూపులు ఉండడంతోనే దళిత కార్మికులపై వేధింపులు, సస్పెండ్లు, చార్జిషీట్లు, కులం పేరుతో దూషించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని, అంబేద్కర్ వాదులు ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు వి. అనిల్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదరి దుర్గం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి):** అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని మందమర్రి ఏరియా ఇన్‌చార్జి జీఎం విజయ్‌ప్రసాద్ అన్నారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గ్రీన్‌పార్కు వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అసోసియేషన్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పంచశీల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం శ్యాంసుందర్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షులు రమేశ్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, లైజన్ ఆఫీసర్ ప్రవీణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకలకు మందమర్రి ఏరియా ఇన్‌చార్జి జీఎం విజయ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులకు బహుమతు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీఎం శ్యాంసుం దర్, డీవైపీఎం మైత్రేయ బందు తదితరులు పాల్గొన్నారు.

**జైపూర్, (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని ఎస్టీపీపీలో ఈడీ చిరంజీవి అంబే ద్క ర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాటాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ శిల్పి, సామాజిక ఆర్థిక వేత్త అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు శ్రీనివాసులు, జేఎస్ సింగ్, పంతుల, వెంకటయ్య, శ్రీనివాస్, తుకారాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రెబ్బెన, (ఆంధ్రజ్యోతి):** ఖైరిగూడ ఓపెన్ కాస్టులో బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం ఎం నరేందర్‌తో పాటు పలువురు అంబేద్కర్ చిత్రపటానికి మాలలు వేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ నరేష్, మేనేజర్ శంకర్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారంశ్రీనివాస్, గోలేటి బ్రాంచీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శేషు, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న మందమర్రి ఇన్‌చార్జి జీఎం విజయప్రసాద్



మంచిర్యాలలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



జన్నారంలో..



కోటపల్లిలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్



మంచిర్యాలలో బార్ అసోసియేషన్ సభ్యులు..



తాండూర్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి







బెల్లంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఏసీసీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి సూచించారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాని కి ఆయన పూల మాల వేసినివాళులు అర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే క్‌ను కట్ చేసి అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తినిపించారు. కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మొయ్య రాంబాబు, వీరస్వామి, నెరివెడ్ల శ్రీనివాస్, కె. రాజయ్య, యస్.రాజయ్య, ఎండీ ఖలీం, రాజనర్సు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలో బీసీ సంఘం నాయకులు, ఆదిజాంబవ సంఘం నాయకులు, మాదిగ హక్కుల దండోర ఆధ్వర్యంలో, టీడీపీ ఆధ్వర్యంలో, పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, దళిత యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఊరు మందమర్రిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.

**చెన్నూరు(ఆంధ్రజ్యోతి):** పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి, మండలంలోని కిష్టంపేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మంచిర్యాల కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, పట్టణాధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ వైస్ చైర్మన్ ముకేష్‌గౌడ్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాలు, బీసీ సంఘం నాయకులు, బహుజన సమాజ్‌పార్టీ నాయకులు వేడుకలు నిర్వహించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

**గర్మిళ్ల(ఆంధ్రజ్యోతి):** ఏసీసీలోని అంబేద్కర్ విగ్రహానికి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, మంచిర్యాల బార్

**దండేపల్లి/లక్షెట్టిపేట(ఆంధ్రజ్యోతి):** మండలంలో అంబేద్కర్ సంఘం, మాల మహానాడు సంఘాం, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, ఊరురా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దండేపల్లి, లక్షెట్టిపేటలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**నస్పూర్(ఆంధ్రజ్యోతి):** పట్టణంలో అంబేద్కర్, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో నిర్వహించారు.

**రామకృష్ణాపూర్ (ఆంధ్రజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామకృష్ణాపూర్‌లో సింగరేణి ఎస్సీ ఎస్టీ కార్మిక సంఘం సీహెచ్‌పీ ఆవరణలో, క్యాతన్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాల్లో నిర్వహించారు.

**కోటపల్లి(ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఎంపీడీవో లక్ష్మయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కుమ్మరి రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని మల్లంపేటలో అంబేద్కర్ జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

**మందమర్రిరూరల్ (ఆంధ్రజ్యోతి):** మండలంలోని ఆదిల్‌పేటలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గండె రాంచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సారంగపల్లిలో ప్రవీణ్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు.

**తాండూర్ (ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో అధికారులు, గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కుల సంఘాల నాయకులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

**కాసిపేట(ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంతో పాటు సోమగూడెం, కోమటిచేను, కొండాపూర్‌యాప, మల్కేపల్లి, రొట్టేపల్లి, దేవాపూర్‌లలో అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. రొట్టేపల్లిలో ఆల్క రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్ విగ్రహం ఏర్పాటుకు భూమి నిర్వహించారు. కాసిపేట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్న ప్రదీప్, మాజీ జడ్పీటీసీ అల్లీ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**వేమనపల్లి(ఆంధ్రజ్యోతి):** మండలంలోని నీల్వాయిలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ జెడ్పీటీసీ ఆర్. సంతోష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాబీర్ ఆలీ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. జాజులపేట గ్రామంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్కె మోహన్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేశం, మాజీ సర్పంచు కొండగొర్ల బాపు, నాయకులు పాల్గొన్నారు.

**జన్నారం(ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల భరత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీ నాయకులు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొర్రిగూడ గ్రామంలో గ్రామస్తులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఇందయ్య, గంగాధర్, ప్రశాంత్, మున్వర్ ఆలీ, జనార్దన్, రాజారాంరెడ్డి, రాజేశ్వర్, ముజాఫర్ ఆలీ, పసివుల్లా, ఇసాక్, మహేందర్, రాజన్న పాల్గొన్నారు.

**నెన్నెల(ఆంధ్రజ్యోతి):** నెన్నెల బస్టాండ్‌లో పంచశీల జెండాను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం మల్లేష్, మహేష్, గట్టు బానేష్, శివలింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గట్టు మల్లేష్ పాల్గొన్నారు.

**కన్నెపల్లి(ఆంధ్రజ్యోతి):** మండలంలో పలు సంఘాల నాయకులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కన్నెపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాధవరపు నర్సింగరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, లక్ష్మణ్, అధికారులు పాల్గొన్నారు. రెబ్బెన గ్రామంలో నాయకుడు జుమ్మిడి లక్ష్మణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

**భీమిని (ఆంధ్రజ్యోతి):** మండలంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవరపు నర్సింగరావు, ఎంపీటీసీ దుర్గం ప్రభాకర్, రాంటెంకి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి (ఆంధ్రజ్యోతి):** బీఆర్ అంబేద్కర్ జయంతిని పట్టణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, ఎంసీపీఐయు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి, పలు వార్డుల్లో శాంతిఖనిగని మీద అంబేద్కర్ విగ్రహాల ఎమ్మెల్యే గడ్డం వినోద్ పూలమాలలు వేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నహకంలో భాగంగా ఎమ్మెల్యే వినోద్‌తోపాటు నాయకులు పాద యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భీమారం(ఆంధ్రజ్యోతి):** మండల కేంద్రంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి,పొడేటి రవి, మండల పార్టీ ప్రెసిడెంట్ మోహన్‌రెడ్డి ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నర్సింగాపూర్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, మేధావులు, యువకులు పాల్గొన్నారు.



భీమినిలో పంచశీల జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



దండేపల్లిలో..



వేమనపల్లి మండలం నీల్వాయిలో ..



కన్నెపల్లిలో..



కాసిపేట మండలం మల్కేపల్లిలో..

### జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

నెన్నెల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు రేనికుంట్ల వెంకటేశ్వర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా కల్పించారు. ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయకులు తోట శ్రీనివాస్, మల్లాగౌడ్, తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### 'భూభారతి'ని వీక్షించిన నాయకులు

కన్నెపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : కన్నెపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌ను నాయకులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో సాయి ప్రశాంత్, ఏఈవో అలేఖ్య, నాయకులు నర్సింగరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

### రామాలయానికి తాళం

కాసిపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కోదండరామాలయం పూజారి నిర్వాహకం వల్ల భక్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. రామాలయంలోని రాములవారి కల్యాణం అప్పుడు జరిగిన ఖర్చుల వివరాల లెక్కలు చెప్పలేదనే ఉద్దేశంతో ఆలయ పూజారి గుడికి తాళం వేసుకొని వెళ్లాడు. దీంతో సోమవారం గుడికి వచ్చిన భక్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఆరుబయట గంటల తరబడి వేచి చూసినప్పటికీ పూజారి రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకొని గుడిని తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# 'ప్రాణహిత'ను నిర్మించి సాగునీరందిస్తాం

(5వ పేజీ తరువాయి..)

అంతమొత్తం నిధులు తాను తీసుకురాలేకపోయానని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రేంసాగర్‌రావుకు పూర్తి స్థాయిలో తమ సహకారం ఉంటుందని, నియోజకవర్గంలో త్వరలో ఇండస్ట్రీయల్ పార్కుకు శంఖుస్థాపన చేస్తామని మంత్రి వివరించారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాలలో విగ్రహావిష్కరణ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. బీజేపీ వారు అంబేద్కర్ విగ్రహాలకు ముసుగులు తొడిగి తమను నిందించే ప్రయత్నం చేస్తున్నారని, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్ రుద్ర సంతోష్, సింగరేణి సీఎండీ బల్‌రాం నాయక్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షులు తూముల నరేశ్ పాల్గొన్నారు.

● **పార్టీ బలోపేతానికి కృషి చేశా..**

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ ఊపిరిసలపని పనుల్లో నిమగ్నమై ఉండి కూడా తమ ఆహ్వానం మేరకు మంచిర్యాలకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజీవ్ యువ వికాసం పథకం కోసం పదివేల మంది దరఖాస్తు చేసుకున్నారని అందరికి







మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

పథకం వర్తింపచేసే బాధ్యత ఉపముఖ్యమంత్రిపై ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3,500 చొప్పున కేటాయించారని అయితే దశలవారీగా 15వేల ఇళ్లను తన నియోజకవర్గానికి ఇవ్వాలని డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశారు. తాను పదేళ్లుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నానని, ఆ విషయం ప్రజలతో పాటు పార్టీ నాయకత్వానికి తెలుసునన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారి వచ్చిన నాయకులు ఇద్దరు మంత్రి పదవిని ఆశిస్తూ తన గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నారని చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం వివేకానంద, గడ్డం వినోద్‌లను ఉద్దేశించి అన్నారు. ఇప్పటికే ఒకే కుటుంబంలో మూడు పదువులు ఉన్నాయని నాలుగో పదవి కూడా ఇస్తారా ఆవేదన వ్యక్తం చేశారు. నాలుకలేని గిరిజనులు, ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజల తరుపున తాను పోరాటం చేస్తున్నానని, తనకు అన్యాయం జరిగితే ఆయా వర్గాలకు కూడ అన్యాయం చేసినట్లవుతుందని పార్టీ అధిష్ఠానానికి సూచించారు.

### ఉప ముఖ్యమంత్రి భట్టికి ఘన స్వాగతం

నస్పూర్,(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుల మంచిర్యాల పర్యటన సందర్భంగా సోమవారం నస్పూర్‌లోని హెలిప్యాడ్ వద్ద అధికారులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12.20 గంటలకు నస్పూర్‌లోని కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ భాస్కర్, జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, కాంగ్రెస్ పార్టీ నస్పూర్ ఇన్‌చార్జి నూకల రమేష్ తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు.



డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

### ఓపెన్ స్కూల్ హాల్ టికెట్లు తీసుకెళ్లండి

దండేపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షల సంబంధించిన హాల్ టికెట్లు అభ్యాసకులు తీసుకెళ్లాలని దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సరేందుల శ్రీనివాస్, సహాయ కోఆర్డినేటర్ సంగర్స్ రాజేశ్వర్‌రావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్స్ దండేపల్లి ఉన్నత పాఠశాలలో తీసుకోవచ్చని, లేదా స్థానిక మీ సేవ, ఆన్‌లైన్ కేంద్రాలలో డౌన్‌లోడ్ చేసుకోని పరీక్షలు రాయవచ్చన్నారు. వివరాల కోసం 8309769067 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

### నీటి సమస్య లేకుండా చూస్తాం

చెన్నూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంకంపేట గ్రామంలోని దుబ్బగూడెం కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఖాళీబిందెలతో బతుకమ్మ ఆడి నిరసన తెలుపగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. డీఈ విద్యాసాగర్ సోమవారం గ్రామంలో పర్యటించి మిషన్ భగీరథ పైపులైన్‌లో కొన్ని లీకేజీలు ఉన్నట్లు గుర్తించారు. రెండు రోజుల్లో మరమ్మత్తులను చేయించి నీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు.

### సన్నం బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

#### ఎమ్మెల్యే గడ్డం వినోద్



సన్న బియ్యం లబ్ధిదారులతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సన్న బియ్యంపంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లగురిజాల గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో సహపంక్తి భోజనం చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబిదారులకు సన్న బియ్యం అన్న ఎలా ఉందని అడిగితెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఉచిత కంటి పరీక్షలు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శ్రీరాంపూర్‌లోని కొత్త రోడ్డులో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ప్రారంభించారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమున్న వారికి తాము ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని ఫౌండేషన్ నిర్వాహకుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు.

### వేతనాలు పెంచాలని వినతి

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలిచాలని వేతనాలు అందిస్తున్నారని జీవో ప్రకారం 25వేలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సుధమల్లహరిక్రిష్ణ, గోవర్ల ఆశయ్య, శ్యాంకుమార్, ఆత్మకూరి తిరుపతి, ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మంచిర్యాల
జిల్లా వార్తలు





## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పలువురు నాయకులు, వివిధ సంఘాల నేతలు

7



మందమర్రిలో కేక్‌కట్ చేస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

# 'ప్రాణహిత' నిర్మించి సాగునీరందిస్తాం..

- రూ. లక్ష కోట్లతో బీఆర్ఎస్ నిర్మించిన కాళేశ్వరం కూలింది
- రూ. వెయ్యి కోట్లతో మంచిర్యాల అభివృద్ధికి చర్యలు
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





మంచిర్యాల సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి, పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



మంచిర్యాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు

మంచిర్యాల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రాణహిత ప్రాజెక్టును పునఃర్నిర్మించడం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు ఇస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. నిర్మించడం చేతగాక బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని వదిలేసిందని, రూ. లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకలిందని డిప్యూటి సీఎం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన రూ. 565 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు వర్చువల్‌గా చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఉపముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్థానికంగా నిర్మిస్తున్న 360 పడకల సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి పనులను పరిశీలించారు. అనంతరం ఐబీ చౌరస్తా నుంచి ఓవర్ బ్రిడ్జీ మీదుగా అర్చన చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు ఓపెన్‌టాప్ జీపులో ప్రయాణిస్తూ రోడ్‌షో నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మంచిర్యాల నియోజకవర్గంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని డిప్యూటి సీఎం చెప్పారు. తన సొంత నియోజకవర్గం మదిర ఎంత ఇష్టమో...అదే స్థాయిలో మంచిర్యాలను కూడ ఇష్టపడతానన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తాను సీఎల్పీ నేతగా పీపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహించానని గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పిప్రీలో 2023 మార్చి16న పాదయాత్ర ప్రారంభించగా ఏప్రిల్ 14న మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఆ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖర్జున్ ఖర్గే హాజరై ప్రసంగిస్తూ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారని, ఆయన చెప్పినట్టుగానే తమ ప్రభుత్వం ఏర్పాటైందని అన్నారు. ఆనాటి మంచిర్యాల సభ తనకు కొత్త ఉత్తేజాన్నిచ్చిందన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి, తాను శ్రీధర్‌బాబు దొరలగడిని బద్దలు కొట్టి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చామని తెలిపారు. మంచిర్యాలలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం నీటమునిగి బాలింతలు ఇబ్బందులు పడుతుంటే చలించిన తాను కొత్త ఆసుపత్రి నిర్మిస్తానని మాట ఇచ్చానన్నారు. ఇచ్చిన మాట మేరకు ఐబీ చౌరస్తాలో రూ.350 కోట్లతో 360 పడకల సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. రాళ్లవాగు ముంపు నుంచి కాలనీలను కాపాడేందుకు రూ.260 కోట్లతో రిటర్నింగ్ వాల్ నిర్మిస్తుండగా, ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు.

**● యంగ్ ఇండియా స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య...**

మంచిర్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున యంగ్ ఇండియా స్కూల్స్ మంజూరు కాగా రూ. 660 కోట్లు ఒకే సారి మంజూరు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆ స్కూల్స్ నిర్మాణం పూర్తయితే ప్రపంచస్థాయి నాణ్యమైన విద్య ఇక్కడి పేద విద్యార్థులకు అందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, కాస్మొటిక్ చార్జీలను 200శాతానికి పెంచినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లకాలంలో మహిళలను మరిచిపోతే తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఉచిత బస్సు సౌకర్యం, వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు, ఎలక్ట్రిక్ బస్సులు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 163 రకాల చికిత్సలకు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు 2లక్షల రుణ మాఫీ ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రూ. లక్ష మాఫీ చేస్తామని ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడతల వారీగా కూడా చెల్లించలేకపోయిందని ఎద్దేవా చేశారు.

**● త్వరలో ఇండస్ట్రియల్ పార్కు..**

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ బాటలో నడువాలనే ఉద్దేశంతో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెల రోజులుగా జైబాపు... జై భీమ్... జై సంవిధాన్ నినాదంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలు రాజ్యాంగాన్ని బలహీన పరిచే విధానాలను పూనుకుంటున్నాయని, ఆయా పార్టీల కుట్రను అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగం, అంబేద్కర్ విషయంలో చులకనగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు రూ.760 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, మంత్రిగా ఉండికూడా ...

మిగతా 7లో



వివిధ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మంచిర్యాల సభకు హాజరైన జనసందోహం

## మహా ప్రస్థానం పేద ప్రజలకు అంకితం

**ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు**



మహా ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మహా ప్రస్థానం పేద ప్రజలకు అంకితం చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కాలేజీరోడ్డులో నిర్మించిన మహాప్రస్థానాన్ని ప్రేంసాగర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోలార్ సిస్టంతో అత్యాధునిక టెక్నాలజీతో మహాప్రస్థానాన్ని నిర్మించామని తెలిపారు. పట్టణంలోని పేద ప్రజల కోసం దీనిని నిర్మించామని, ఒక్క పైసా ఖర్చులేకుండా ఉచితంగా దహన సంస్కారాలు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ఎనిమిది అందుబాటులో ఉన్నాయని మరో రెండు ఎలక్ట్రిక్‌తో దహనం చేసే విధంగ యంత్రాలను తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, నాయకులు చిట్ల సత్యనారాయణ, తూముల నరేశ్, కుల సంఘాల నాయకులు వ్యాపార సంఘం నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా**



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీ అంబర్‌కిషోర్ ఝా

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి మరువలేనిదన్నారు.దీర్ఘ దృష్టితో దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగాన్నిరూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీసీ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

## పార్టీలు మారడం కాదు.. ప్రజలకు ఏం చేశామన్నదే ముఖ్యం

**- ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

జైపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పార్టీలు మారడం కాదు ప్రజలకు ఎంత వరకు మంచి చేశామనేదే ముఖ్యమని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మాట్లాడుతూ కాకా కుటుంబమంటేనే సేవ చేసే కుటుంబమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా గుర్తించారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన ఇంటికి వచ్చి కాంగ్రెస్‌లో చేరాలని కోరిన తర్వాతనే బీజేపీలో నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఇప్పటి వరకు కాకా కుటుంబం నుంచే ఎంపీలుగా గెలిచి సత్తా చాటామన్నారు. బీజేపీలో ఉండి ఉంటే పెద్దపల్లి ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయ్యేవాన్ని అని పేర్కొన్నారు. కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరి ఓడించామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మంతెన లక్ష్మణ్, పండగ రాజన్న, శీలం వెంకటేశం, గోనె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### దళితులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గత డిసెంబరు నెలలో అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజులుగా ముఖ్యమంత్రి బిజీగా ఉన్నా దళితులకు సంబంధించి సమయం కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. మాల, లిడ్‌క్యాప్, నేతకాని కార్పోరేషన్లను ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దళితుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అన్నిరంగాల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించేలా చొరవ చూపాలన్నారు. ఇటీవల చేపట్టిన జైభీం, సంవిధాన్ కార్యక్రమాలపై ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ

- ప్రతీ ఒక్కరు అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన కలిగి ఉండాలి
- చిన్ననిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుంది
- జిల్లాలో 2024 సంవత్సరంలో 68 అగ్నిప్రమాదాలు





మంచిర్యాల ఫైర్ స్టేషన్



ప్రమాదాల నివారణకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మంచిర్యాల క్రైం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): చిన్న నిర్లక్ష్యంతోనే పెద్దపెద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వేసవికాలం వచ్చిందంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా పరిసర ప్రాంతాల్లో ఆకులు, గడ్డి పొదల్లో నిర్లక్ష్యంగా స్మోకింగ్ చేసి వదిలేసిన బీడీ, సిగరెట్లే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పెద్దపెద్ద షాపింగ్ మాల్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఎక్కువ డంపింగ్ యార్డులు, గుడిసెలులో తరుచుగా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. గోదాములు, గిడ్డంగులు వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే తాత్కాలిక నిర్మాణాలు, పందిర్లు గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా ఎండిన గడ్డినే వాడుతారు. గడ్డివాములు గుడిసెలకు దూరం లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు గాలికి నిప్పురవ్వలు చెలరేగి ఎక్కువ ఆస్తినష్టం సంభవిస్తుంటాయి. పట్టణాల్లో షాపింగ్ మాల్స్‌లు నిర్మించినప్పుడు ఫైర్ ఇంజిన్ చుట్టు తిరిగేలా కనీసం ఐదు మీటర్లు రోడ్డును ఉంచి నిర్మాణాలు చేపట్టాలి. కానీ పట్టణాల్లో అవేమి పట్టించుకోకుండా ఇష్టారీతిన భవనాలు నిర్మిస్తున్నారు. దానివల్ల ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ ఇంజన్ వెళ్లలేకపోవడంతో ఆస్తినష్టం ఎక్కువగా జరుగుతుంది. ఇంటిలో గ్యాస్‌కు సంబంధించిన పరికరాలు వాడినప్పుడు మహిళలు జాగ్రత్తలు పాటించాలి. అలాకాకుండా నిర్లక్ష్యంతో ఒక్కొసారి గ్యాస్ పేలే అవకాశాలు కూడా ఉంటాయి. దీని వల్ల కూడ అగ్ని ప్రమాదాలు సంభవించే అకాశాలు ఉన్నాయి.

**● అగ్నిప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలు...**

- వేసవి కాలంలో మండే వస్తువులకు దూరంగా ఉండాలి.
- విద్యుత్ వైరింగ్‌ను క్రమం తప్పకుండ తనిఖీలు చేయాలి.
- సర్క్యూట్‌లను ఓవర్‌లోడ్ చేయకుండ చూసుకోవాలి.
- అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో అగ్నిమాపక యంత్రాలను నిల్వ చేయాలి.
- అన్ని ఇళ్లకు, షాపింగ్ మాల్‌కు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రతీ ఒక్కరు సురక్షితంగా ఎలా బయటపడాలో తెలుసుకునేలా ఫైర్ ఎస్కేప్ ప్లాన్‌ను కలిగి ఉండాలి.
- షాపింగ్ మాల్‌లో, గిడ్డంగుల్లో పని చేసే వర్కర్లకు ఈ ప్లాన్‌ను క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయించాలి.

### మంచిర్యాలలో ఫైర్ సిబ్బంది...

మంచిర్యాల ఫైర్ స్టేషన్‌లో 15మంది సిబ్బంది ఉన్నారు. ఒక ఫైర్ స్టేషన్ ఆఫీసర్, ఇద్దరు ఫైర్‌మెన్‌లు, ఇద్దరు డ్రైవర్ ఆపరేటర్లు, పదిమంది ఫైర్‌మెన్స్ ఉన్నారు. రెండు ఫైర్‌ఇంజిన్లు పనిచేస్తున్నాయి. జిల్లాలో ఐదు మండలాలు మంచిర్యాల పరిధిలోకి వస్తాయి. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్, హాజీపూర్, దొనబండ, లక్షెట్టిపేట, మందమర్రి ఫైర్‌స్టేషన్ పరిధిలోకి వస్తాయి. మండలాలు ఎక్కువగా ఉన్నందున మరికొంత మంది సిబ్బందితో పాటు మరొక్క ఫైర్ స్టేషన్ అందుబాటులోకి తెస్తే ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఫైర్‌అధికారులు తరుచు షాపింగ్ మాల్స్, సినిమా టాకీస్, పెట్రోల్‌బంక్, రద్దీప్రదేశాల్లో షాపింగ్ మాల్‌లు ఎక్కువగా తనిఖీలుచేస్తూ ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. పాతకాలం బిల్డింగ్‌లకు ఫైర్ సేఫ్టీ లేకుండానే నిర్మాణాలు చేపట్టడంవల్ల అగ్ని ప్రమాదాలు సంభ వించినప్పుడు సమస్య ఎక్కువగా అవుతుంది. ఫైర్ ఇంజన్ లోపలికి రాకుండా ఉండడం వల్ల అగ్నిప్రమాదాల నివారణ ఒక సవాల్‌గా మారుతోంది. ఇప్పటికైనా అధికారులు జిల్లా కేంద్రంలో అన్నింటిని పరిగణలోకి తీసుకొని ఎన్‌వోసీ అందజేయాలి. అప్పుడే అగ్ని ప్రమా దాలను నివారించవచ్చు.

### నిర్లక్ష్యంతోనే అగ్ని ప్రమాదాలు ఎక్కువ...



ఎక్కువగా ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లనే సంభ విస్తాయి. మామిడితోటలు, ఇతర తోటల వద్ద ఎండినగడ్డి, రాలిన ఎండు ఆకులు ఎక్కువగా ఉంటాయి. స్మోకింగ్ చేసి వాటిని పడేయడం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే గడ్డిని, ఆకులను ఎప్పటికప్పుడు తొలగించాలి. ఫైర్ గ్యాప్‌ను పాటించాలి. షాపింగ్ మాల్స్‌లో ఎక్కువగా ఓవర్‌లోడ్‌వల్ల షార్ట్‌సర్క్యూట్ అవు తుంటాయి. ఎప్పటికప్పుడు వైరింగ్ కరెక్టు ఉందా లేదా ఓవర్ లోడ్ లేకుండా చూసుకోవాలి. అలాంటప్పుడే ప్రమాదాలు నివారించుకోవచ్చు. ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 14నుంచి 20 వరకు అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు ను కల్పిస్తున్నాం. ఎక్కడైన ప్రమాదాలు సంభ విస్తే స్టేషన్‌ఫైర్ అధికారి ఫోన్ 8712699195, ఫైర్‌స్టేషన్ నంబర్ 8712699194 నంబర్లలో సంప్రదించాలి.

**- స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రమేశ్‌బాబు**

### అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల20 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.